దూరమయిన
ప్రేయసి
దెయ్యమై
పీడిస్తుంటే
అతనేం చేశాడు?

# ఆదివారం అమావాస్య

సి హెచ్.రమేష్
కథ

ఆకాశం రంగు మారుతుంది...

"సూర్యాస్తమయం" అనే ప్రకృతి ప్రక్రియ మొదలయ్యింది.

ఆరోజే ఆదివారం — అమావాస్య.

మరికొంచెం సేపట్లో చిక్కటి చీకటి — నల్లటి చీకటి.

మొత్తం అంధకారం — గాఢాందకారం.

కంట్లో వేలు పొడుచుకున్నా కనిపించని చీకటి.

తీతువుకూత ఎక్కడ్నుండో విన్పిస్తుంది భయంకరంగా.

కుక్కలు అదోమాదిరిగా అరుస్తూ భయాన్ని కలిగిస్తున్నాయి.

చిట్టిబాబు అపుడే ఇంటికొచ్చి 'టక్... టక్..." మంటూ తలుపుతట్టాడు.

రెండు నిముషాలు గడిచాక "కి...ర్... ర్..." మంటూ తలుపు తెరుచుకుంది.

తెరుచుకున్న తలుపు సందులోంచి తల బైటికి పెట్టి "ఏరా ఇంత పొద్దుపోయే వరకు ఏం రాచకార్యాలు వెలగబెడ్తున్నావు..." అంది చిట్టిబాబు బామ్మ.

"ఏం లేదు బామ్మ... మా ఫ్రెండ్ ఇంటికి వెళ్ళాము..." అంటూ లోపలికి అడుగుపెట్టాడు.

"ఆగు... వెళ్ళి కాళ్ళు కడుక్కొని లోపలికి రా...!" అన్నీ తిరిగి ఏం తొక్కొచ్చావో ఏమిటో...? డైరెక్ట్‌గా లోపలికి వచ్చేస్తున్నావు...!

'ఏంతొక్కినా చెప్పుల్తోనేకద బామ్మ!"

"చెప్పుల్తో తొక్కినా, చేతుల్తో ముట్టినా "భూతాలు ప్రేతాలు పట్టుకుంటే వదలవు రా నాయనా!"



అదంతా ఒట్టి ట్రాష్‌గాని నాకు ఆకలిగా ఉంది. అన్నం పెట్టు బామ్మ...!

''త్వరగా బట్టలు మార్చుకుని రా...! ఈలోపు వడ్డిస్తా...!

* * *

భోజనం అయ్యాక మేడమీద తనగదిలో కెళ్ళి తలుపేస్కుని సిగరెట్టు ముట్టించాడు తనకు మిగిలింది బామ్మ ఒక్కతే. అమ్మా,నాన్న చిన్నప్పుడే యాక్సిడెంట్‌లో

పోయారు. అయిన వాళ్ళెవరు లేకపోయినా ఏ లోటు రాకుండా పెంచి పెద్ద చేసింది బామ్మ. అందుకే బామ్మంటే భయం, భక్తి ప్రేమాను. తనకి తలనొప్పిగా ఉంటే చాలు ఆవిడ చేసే హడావిడి అంతా ఇంతా కాదు... అంటూ బామ్మను తలుచుకుంటుంటే తెలియకుండానే కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

* * *

సమయం రాత్రి 12 గంటలు కావస్తూంది.

టీవీలో 'పొలిటర్ గెస్ట్' ఇంగ్లీష్ సినిమా వస్తుంది. మంచి ఇంట్రస్ట్‌గా చూస్తున్నాడు చిట్టిబాబు. సినిమా టెన్షన్‌లో మరో సిగరెట్ ముట్టించాడు...

ఇంతలో ప్రక్కనున్న ఎర్రఫోను మోగింది. రిసీవర్ తీసి

''హలో... చిట్టిబాబు దిస్‌సైడ్...

''చిట్టిబాబు వని నాకు తెలుసు''... అంది ఓ కంఠం.

అది ఆడ కంఠమో మగ కంఠమో తెలీడం లేదు. మాటలు గర... గర...మంటూ విన్పిస్తున్నాయి. ఫోనులో ఏవేవో వింత చప్పుళ్ళు, కేకలు, అరుపులు... ఏమీ అర్థమవడం లేదు.

''సారీ... మీరెవరు...?''

''నన్ను అపుడే మరిచిపోయావా... చిట్టీ ...?''

''చిట్టిబాబు గుండె ఓ క్షణం కొట్టుకోవడం మానేసింది. తన గుండె చప్పుడు తనకే విన్పిస్తూంది. మాటలుగొంతుదాటి బయటకు రావడంలేదు. ఎలాగో కష్టపడి...

''నువ్వు... నువ్వు...''

''అవును... నేనే... గుర్తు పట్టావన్నమాట... చాలా కాలమైంది కదా మరిచిపోయావేమో అనుకున్నా... నేనింకా గుర్తున్నానన్నమాట... హ...హ్హా...హ్హా...''

చిట్టిబాబుకి వళ్ళంతా చెమటలు పట్టేసింది. కాళ్ళు, చేతులు వణుకుతున్నాయి.

''ఇప్పుడు... ఎక్కడ్నుంచి ఫోను...?'' అంటూ నసుగుతూ అడిగాడు...

''హ...హ్హా...హ్హా...'' అంటూ భయంకరమైన నవ్వు.

''హలో...హలో...''

ఫోన్ క్రెడెల్ చేసిన చప్పుడు.

* * *

ఉదయం గం.5.30.

బామ్మ చీపురుతో ప్రత్యక్షం.

చిట్టిబాబు కుర్చీలో కూర్చొని కునికిపాట్లు పడ్తున్నాడు...

''చిట్టీ...''

''వో...'' అంటూ అరచి కూర్చున్నాడు.

ఆ అరుపుకి భయపడినా ''ఏమిట్రా ఈ గావుకేకలు...? ఏమైంది...?'' అంటూ కంగారుగా అడిగింది.

జగ్గులోంచి నీళ్ళు గ్లాసులోకి వంపుకుని గట...గటా తాగేశాడు... చుట్టూ చూసాడు వెలుగువస్తూంది. కాస్త తమాయించుకుని జరిగిందంతా చెప్పాడు.

''ఏడ్చావు వెధవా, పడుకునేప్పుడు

వెధవ సినిమాలు, వెధవాలోచనలూను...''

''కాదు బామ్మ... నిజం... ఆ గొంతు నిజంగా స్వప్నదే...'' భయంకరంగా నవ్వుతూ

''గుర్తు పట్టావన్నమాట... చాలాకాలమైంది కదా... మరిచిపోయావేమో అనుకున్నా... అంది.

అంతే... ఈసారి బామ్మకి చెమటలు పట్టాయి.

* * *

స్వప్న...

మా వీధిలో ఉండే పరంధామయ్య మాస్టారి కూతురు... పైగా తన క్లాస్‌మెట్...

డిగ్రీ ఫస్ట్‌క్లాసులో పాసయ్యిన రోజున ఈ విషయం చెప్పడాన్కి మాస్టారింటికి వెళితే తీయని ముద్దిచ్చి... ప్రేమిస్తున్నానని చెప్పిన సుందరి...

కులాలువేరని, ఆస్తిలేదని, కోరినంత కట్నం ఇవ్వలేరని ''అప్పుడే మా వాడికి పెళ్ళేమిటి...? వీడింకా చాలా చదవాలి. ఎంతో ఉన్నత స్థితికి వచ్చాకే పెళ్ళి...'' అంటూ తప్పించింది.

ఈ విషయం వీధంతా తెల్సింది. ఇది అవమానంగా భావించి వద్దనా వినకుండా స్వప్నకు పెళ్ళి చేసారు మాస్టారు.

స్వప్న భర్త శాడిస్ట్. కట్నం చాల్లేదని రోజూ పెట్టే బాధలు పడలేక పుట్టింటికి చేరింది స్వప్న. ఓరోజు వీధి మలుపులో ఎదురయ్యింది.


''ఎలా ఉన్నావు స్వప్న...?''

''నీవు చేసిన పనికి చావలేక బ్రతికున్నా...! నా కష్టాలన్నిటికి నీవే భాద్యుడవు...!''

''ఛ... అవేం మాటలు స్వప్న...?''

''ఏం చేయమంటావు చిట్టీ...! నువ్వే నన్ను చేస్కున్నుంటే ఈ కష్టాలన్నీ తప్పేవిగా...!''

నేనేం మాట్లాడలేక పోయాను. ఏడుస్తూ వెళ్ళిపోయింది స్వప్న.



మరో రెండు రోజులకు స్వప్న భర్త వచ్చి దౌర్జన్యంగా తీసుకుపోయాడు. ఆ రోజు రాత్రి స్వప్న వంటింట్లో కిరోసిన్ వంటిపై పోసుకుని నిప్పంటించుకుని పూర్తిగా కాలిన గాయాలతో ఆస్పత్రిలో కన్నుమూసింది.

ఆ షాకుతో పరంధామయ్య మాష్టారికి పిచ్చెక్కింది.

ఆనాడు చనిపోయిన స్వప్న ఈరోజు ఇలా ఫోనులో...

* * *

సోమవారం:

పాపారావు చిట్టిబాబుకి డియరెస్ట్ ఫ్రెండ్. పాపారావుని తోడురమ్మని బతిమాలి తీసుకొచ్చాడు.

చిట్టిబాబు వంకో వెర్రి చూపుచూసి, ఆ తరువాతో నవ్వునవ్వి సరే అన్నాడు.

"ఉరేయ్ పాపా భయమేస్తుందిరా...!"

"నేనుండగా భయమేంట్రా...? ఆంజ నేయదండకం చదువుకో...!"

ఇంతలో 'ట్రింగ్..ట్రింగ్..' మంటూ ఫోను మోగింది...!

ఫోనువంక భయంగా చూసాడు చిట్టిబాబు.

"నే మాట్లాడతానుండు..." అంటూ ఫోనెత్తాడు పాపారావు...

"ఉరేయ్ చింపాంజీ ఫోన్ చిట్టి కివ్వు... హ...హ్హా...హ్హా...!"

"నిజమే... తనకు కాలేజిలో చింపాంజి అంటూ నిక్‌నేమ్ పెట్టి తననేడిపించేది, ధైర్యంగా తనని చింపాంజి అని పిలిచేది స్వప్న ఒక్కతే... అయితే సందేహం లేదు. ఈ అర్ధరాత్రి ఫోను వ్యవహారాలు స్వప్న చేసేది నిజమేనన్న మాట..." అనుకుంటూ చిట్టిబాబు వంక జాలిగా చూసాడు.

వెంటనే సిగరెట్ యాష్ ట్రేలో కుక్కి పాపారావు చేతిలోంచి ఫోన్ లాక్కున్నాడు చిట్టిబాబు.

"హలో...!"

"ఎందుకు చిట్టీ సిగరెట్ యాష్‌ట్రేలో కుక్కావ్...? చాలా టెన్షన్ ఫీలవుతున్నావుగదా...

మరో సిగరెట్టు ముట్టించు... హ..హ్హా...హ్హా... నీ షర్టు పాకెట్‌మీద స్వీట్ హార్ట్ అని ఉంది కదా... ఎప్పటికైనా నీ స్వీట్ హార్ట్ నాదే... హ...హ్హా...హ్హా..."

"అంటే స్వప్న తనచుట్టూ ఉంటూనే గాలిలో మాట్లాడుతుంటే తను ఫోనులో వింటున్నాడు. హే... భగవాన్.." అంటూ తలపట్టుకున్నాడు చిట్టిబాబు.

పాపారావుకయితే హిస్టీరియా పేషంటులా వణికిపోతున్నాడు...

* * *

మంగళవారం:

ఉదయం సైకియాట్రిస్ట్ దగ్గరకు వెళ్ళారు మిత్రులిద్దరూ...

వీళ్ళవంక పిచ్చివాళ్ళని చూసినట్లు చూసి "ఈ రోజుల్లో దెయ్యాలు భూతాలు ఏంటయ్యా...?" మీరసలు చదువుకున్న వాళ్ళలా కనిపించడం లేదు..."

"మరయితే రోజూ రాత్రుళ్ళు ఫోను...?"

"ఎవరైనా మిమ్మల్ని ఏడిపించడానికి

చేస్తున్నారేమో...!"

వెంటనే అక్కడ్నుంచి బయలుదేరి టెలిఫోన్ ఎక్స్ఛేంజికి వెళ్ళారు. వీళ్ళ వీధిలోని అరుంధతి అనే అమ్మాయి టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో ఆపరేటర్‌గా పనిచేస్తుంది. వెళ్ళి ఆమెను కలుసుకుని తమ బాధంతా చెప్పుకున్నారు.

"ఈ రోజు రాత్రి మీ ఇంటికొచ్చే ఫోన్‌కాల్స్ రికార్డ్ చేస్తారు... ఎక్కడ్నుంచి వచ్చేది మీకు చెబుతానని..." మాటిచ్చింది అరుంధతి.

ఆనందంగా ఇంటికొచ్చారు మిత్రులిద్దరూ...

* * *

అదేరోజు రాత్రి...

మరలా అలాగే ఫోను, అవే మాటలు, అదే నవ్వు, అవే శబ్దాలు.

వెంటనే ఎక్స్ఛేంజికి ఫోనుచేసి అడిగాడు చిట్టిబాబు.

"మీకిప్పుడేమి ఫోను రాలేదు...! మీ పని మీదే ఈ రోజు నైట్‌డ్యూటీలో ఉన్నాను..." అంటూ చెప్పింది అరుంధతి.

మరల భయం, వెన్నులో వణుకు.

"దెయ్యాలు చేసే ఫోను ఎక్స్ఛేంజిలో రికార్డవ్వవన్నమాట..." అన్నాడు పాపారావు వణుకుతూ.

"స్వప్న పేరుతో ఎవరేనా చేస్తున్నారేమో అనుకున్నా...! కాని స్వప్నే అని అర్థమైంది...!

ఇక నా జీవితానికి నవ్వుతూ బ్రతికే రోజులు రావేమో...!"

"రేపట్నుంచి నేను రాను. నీ చావేదో నీవు చావు...!" ఖచ్చితంగా చెప్పాడు పాపారావు.

ఇలాగే మరో నాలుగు భయంకర రాత్రులు గడిపాడు.

అతని ఆలోచనలన్నీ స్వప్న మీదే. తనను చేసుకోలేదని, ఆమెచావుకి తనే



## బాకీ

ఏమయ్యా నా బాకీ ఎప్పుడిస్తావు! నిద్రబోతున్న అప్పలరావుని లేపుతూ అడిగాడు వడ్డీ వ్యాపారి పరంధామయ్య.

"ఇంకో అర్ధగంటలో నీ బాకీ తీర్చేవాణ్ణే. అనవసరంగా నిద్రలేపి వచ్చే డబ్బును పాడుచేసావు!" చిరాకు పడుతూ అన్నాడు అప్పలరావు.

"ఏంటీ అర్ధగంటలోనా! ఎలా తీర్చేవాడివి!"

"ఏముంది, లాటరీలో లక్ష రూపాయలొచ్చాయి కలలో. అవి అందుకోబోతుండగా నువు లేపావు మరి"

"ఆ".

–శ్రీకొండ (ఎర్రబోడు)

కారణమని నమ్ముతుందా...? తనపై పగ తీర్చుకోవడానికి తనకి మనశ్శాంతి లేకుండా చేస్తుందా...? తన జీవితం ఇలా గడిచేకంటే చావడం మేలు. తన చుట్టూ ఏదో తెలీని గాలి. తన చెవులకు వినీ వినిపించని శబ్దాలు.

"ప్రతీరాత్రి వసంతరాత్రి.. ప్రతిగాలి పైరగాలి..." అనే పాట గుర్తొచ్చింది. కాని తన విషయంలో "ప్రతీరాత్రి కాళరాత్రి ప్రతీగాలి సుడిగాలి..." ఇలా ఆలోచిస్తూనే లైటు ఆర్పడానికి బెడ్ ల్యాంప్ దగ్గరికి వచ్చాడు.

టీపాయ్ మీద తెల్లకాగితం. ఆ కాగితంపై అస్పష్టంగా అక్షరాలు. తను ఇంతకుముందు లైటు వేసినపుడు వట్టి తెల్లకాగితం మరి ఇప్పుడో...? అంటూ కాగితం తీసుకుని చదవడం మొదలుపెట్టాడు.

"నీవు నాకు కావాలి..."! అని ఉంది.

అంటే తనను చంపి తీసుకుపోతుందా...?

"స్వప్నా...! నన్ను చంపేయ్ ...! త్వరగా చంపేయ్ ...! ఈ బాధను నేను భరించలేకపోతున్నా...! నాకు ఓర్పు నశించిపోతుంది...! అని మనసులో అనుకున్నాడు.

* * *

ఓం...భీం...క్రీం...క్రీం...

మారేజంభం...భం...భం...భం...

ఏయ్ ... కామిని, శామిని, ఢామిని, పిశాచి... ఈ ఈతకల్లు తాగి ఈ నల్లకోడి రక్తాన్ని తాగు...! అంటూ కొంచెం తడివిభూదిని ముగ్గులు వేశాడు ఇంకొంచెం సేపు ఏవోవో చేసి "నీవు చిట్టిబాబుని వదిలి వెళ్ళావా...?" అంటూ అడిగాడు. ఆ తర్వాత చెవి ఆనించి "నీవు వెళ్ళిన గుర్తుగా ఇప్పుడు నిమ్మకాయ కోస్తాను. దానిలోంచి రక్తం రావాలి... లేదా నిన్ను బంధించి సీసాలో పెట్టి స్మశానంలో పూడ్చుతా...!" అంటూ చాకు తీసుకుని నిమ్మకాయను కోసాడు. దానిలోంచి చిక్కటి నెత్తురు కారసాగింది. అంతకు ముందు వేసిన ముగ్గు భగ్గుమని అంటుకుంది. బామ్మ, చిట్టిబాబు కళ్ళప్పగించి విస్మయంగా చూసారు. ఆ తరువాత ఇల్లంతా విభూది చల్లి రాత్రికి స్మశానంలో మేకపోతును బలి ఇవ్వాలి అంటూ రెండువేలు తీసుకుని వెళ్ళిపోయాడు గజవీర భయంకర మాంత్రికుడు పోతరాజు.

* * *

"హలో గుడ్మార్నింగ్...!" అంది రాధ.

"బేడ్ మార్నింగ్...!" అన్నాడు చిట్టాబాబు.

"ఎందుకు...?"

"ఎందుకేమిటి...? ఈ మధ్య స్వప్న దయ్యంగా మారి రోజు నన్ను ఏడిపిస్తుందండీ...! భయపడి చస్తున్నాననుకోండి...!"

"హ...హ్హా...హ్హా...హ్హా...!"

"ఈ నవ్వు... ఎక్కడో విన్నట్టుందే...!" అంటూ భయంగా, అనుమానంగా రాధ వంక చూసాడు చిట్టిబాబు.

"నాదే...! మీకు ఫోన్‌చేసి రోజూ

టేజ్ వేసేది నేనే...!''

"మీరా...? ఎందుకు...?"

''ఎందుకంటే నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను గనుక...!''

''ప్రేమిస్తున్నారా... ఇదేం ప్రేమండి బాబు...! భయపడి చస్తున్నాను. ఎలా చావాలా అని ఆలోచిస్తున్నాను...! అయినా ఎవరూ ఫోన్ చేయడంలేదని ఎక్స్చేంజిలో అరుంధతి చెప్పింది...?''

''అలా అని నేనే చెప్పమన్నాను... మీరు సరిగా గమనించారా...? మీ రూమ్ కిటికీకి ఎదురుగా రెండొందల మీటర్ల దూరంలో నా రూమ్ ఉంది. మీరు ఏం చేస్తున్నా నాకు క్లియర్‌గా కన్పిస్తుంది. మీరు వేసుకున్న షర్టుకలరు, షర్టు పాకెట్ మీద ఉన్న నేబుల్స్ ఏమున్నాయో అన్నీ బైనాక్యులర్‌లో చూసి వెంటనే చెప్పేదాన్ని..'' ఇప్పటికైనా అర్థమైందా...!

"మా పాపారావుకి చింపాంజి అని స్వప్నని క్నేమ్ పెట్టిన సంగతి మీకెలా తెల్సు...?-''

"మీ పాపారావుని చూసిన స్వప్న ఒక్కతే కాదు, ఎవరు చూసినా చింపాంజి ఆనే అనుకుంటారు...! అంతేకాదు తెల్ల కాగితం మీద పాలతో అక్షరాలు రాసి మీ పనిమనిషికి ఇచ్చి పంపాను. అది బెడ్ ల్యాంప్ వేడికి అక్షరాలు అస్పష్టంగా కనిపించడంతో మీరు నిజంగానే ఇది స్వప్న పనని భయపడ్డారు...!''

''ఆ భూతవైద్యుడు ఇది దెయ్యాల పనేనని చెప్పి మా బామ్మదగ్గర రెండు వేలు గుంజాడు...!''

''ఏముంది పచ్చభాస్వరం పీభూదిలో కలిపి ముగ్గులు వేసాడు. దానికి గాలి తగిలి ఆరాక అంటుకుంది. చాకుకి మందారపూలు రుద్ది ఆరేక నిమ్మకాయలు కోస్తే రక్తంలానే నిమ్మరసం కారుతుంది. ఇంకేముంది నిజంగా రక్తమని భయపడి రెండు వేలు ఇచ్చి పంపారు...!'' అంటూ నవ్వింది.

"యూ... నన్నే మోసం చేస్తావా...?''

''మోసం కాదు మహానుభావ...మీ తెలివితేటలు... ఐమీన్ మీ అజ్ఞానం...!''

''రాధా...! స్వప్నను మూర్ఖంగా ఆలోచించి దూరం చేసుకున్నాను. కాని నిన్నిక దూరం చేసుకోను...!'' అంటూ తన కౌగిలిలో బంధించి తన పెదవులతో రాధ పెదవులందుకున్నాడు.

ప్చ్... ప్చ్... ప్చ్...

*

